# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 05 సెప్టెంబర్ 2024

Digital Edition


## సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం

ప్రజా గొంతుక డెస్క్



రాబోయే రోజుల్లో ఒక బిజినెస్ హబ్‌గా మారబోతున్న తెలంగాణలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి విద్యుత్ శాఖపై ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రాష్ట్రంలో విద్యుత్ రంగం, ప్రజల అవసరాలకు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.రాష్ట్రంలో డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి చేసేందుకు వీలుగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెరిగేలా చర్యలు.వివిధ శాఖల పరిధిలో నిరుపయోగంగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడానికి రైతులకు ఉచితంగా సోలార్ పంప్‌సెట్లు. అందుకు కొండారెడ్డిపల్లెలో పైలట్ ప్రాజెక్టు. వంటగ్యాస్ బదులుగా సోలార్ విద్యుత్ వినియోగ విధానం. మహిళా సంఘాలకు శిక్షణ.అటవీ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు.ప్రతీ ఏటా 40వేల మెగావాట్స్ విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ.ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం.

## హీరోల భారీ విరాళాలు

## ప్రజలకు అండగా మేము సైతం..



### ఏపీ, తెలంగాణకు డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ భారీ విరాళం

ప్రజా గొంతుక డెస్క్

తెలుగు రాష్ట్రాల్లో ఊహించని వరదలతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే తెలుగు స్టార్ హీరోలు చిరంజీవి, పవన్ కళ్యాణ్, ప్రభాస్ అల్లు అర్జున్ మహేశ్ బాబు లు కోట్లు



సహాయం చేశారు.ప్రభాస్ రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పిన రూ.2 కోట్లు విరాళం ప్రకటించాడు. అంతకు ముందు రూ.5 కోట్లు అని అన్నారు. అయితే అది కేవలం పుకారు మాత్రమే అని తేలింది.మరోవైపు అల్లు అర్జున్.. మొత్తంగా రూ.కోటి రూపాయలు విరాళం ప్రకటించాడు. అంటే తలో రాష్ట్రానికి రూ.50 లక్షలు. ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కల్యాణ్ భారీ విరాళాన్ని ప్రకటించారు. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలకారణంగా నష్టపోయిన బాధితులకు ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ భారీ విరాళాన్ని ప్రకటించారు. తెలంగాణకు రూ. కోటిని సీఎంకు స్వయాన అందజేస్తానని తెలిపారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలోని 400 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు తనవంతుగా లక్ష రూపాయల చొప్పున రూ. 4 కోట్లు, ఏపీకి రూ. కోటి అందజేస్తానని ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి రెండు రాష్ట్రాలకు 50 లక్షల చొప్పున సాయం ప్రకటించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వరద బాధితులను ఆదుకునేందుకు రూ.కోటి భారీ సాయాన్ని ప్రకటించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు రూ.50 లక్షల చొప్పున మహేష్ సాయం చేశారు.



## జేసీబీలో ప్రయాణిస్తూ

# వరద బాధితుల పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్



నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాలుగో రోజు పర్యటించారు. వాహనాలు వెళ్లలేని ప్రాంతాల్లో జేసీబీలో ప్రయాణిస్తూ వరద బాధితులను పరామర్శించారు. ఆహారం, తాగునీరు అందుతుందా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇస్తూ పర్యటన కొనసాగించారు. మరోవైపు వరద తగ్గడంతో బురద తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ఫైరింజన్లు, పొక్లెయినర్లు, టిప్పర్ల సాయంతో వ్యర్థాలను తొలగిస్తున్నారు.వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## వాళ్ళను చూస్తే నా కళ్లలో నీళ్లు వచ్చాయి..

## వరద బాధితుల కు నెల జీతం

ప్రజా గొంతుక డెస్క్




కేసీఆర్ ఆదేశాలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు, ఎంపీల అందరి నెల జీతం వరద బాధితులకు ఇస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్రావు తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ల నెల జీతం కూడా ఇస్తామని చెప్పారు.ఖమ్మం వరద బాధితులకు సహాయం చేయడానికి అందరు ముందుకు రావాలి. సిద్దిపేట మున్సిపల్ కమిషర్ రూ.11 వేల విరాళం ఇచ్చారు. సిద్దిపేట నుంచి వెళ్లే సరుకులను ఖమ్మం వరద బాధితులు ఇంటింటికి అందిస్తాం. 6 లారీల్లో ఖమ్మంకు సరుకులను పంపుతున్నాం. రాష్ట్రంలో వరదలు వచ్చాయి. నేను ఖమ్మం వెళ్ళాను. వరద బాధితులు 24 గంటలు నీటిలో ఉన్నారు. వాళ్ళను చూస్తే నా కళ్లలో నీళ్లు వచ్చాయి.వాళ్లకు ఏమి లేవు. అన్నీ కొట్టుకుపోయాయి. వాళ్లకు మన సిద్దిపేట నుంచి 500 గ్రాసరి కిట్లు పంపించడానికి అమర్ నాథ్ సేవా సమితి ముందుకు వచ్చింది. అమర్నాథ్ సేవా సమితికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సిద్దిపేట నిలయం. చెరువులను కాపాడం మన అందరి బాధ్యత. ఆకర్షణ కన్నా ఆధ్యాత్మికత ముఖ్యం..మట్టి వినాయకులను పూజిద్దాం'అని హరీశ్రావు పిలుపునిచ్చారు.

## ప్రధాని ఎందుకు స్పందించరూ :

### వైఎస్ షర్మిల సూటి ప్రశ్న



ప్రజా గొంతుక డెస్క్

ఏపీలో తలెత్తిన విపత్తుపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు.ఏపీలో తలెత్తిన విపత్తుపై ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు స్పందించడం లేదని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. బుధవారం విజయవాడలో వరద ముంపునకు గురైన సింగ్నగర్ కాలనీ బాధితులను పరామర్శించారు. అనంతరం ప్రకాశం బ్యారేజీని సందర్శించారు.దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు కారణమైన ఏపీ కష్టాల్లో ఉంటే ఆదుకోరా అని నిలదీశారు. సుమారు 5 లక్షల మంది వరద ప్రభావానికి లోనయ్యారని, లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని అన్నారు. ఘోర విపత్తు జరిగితే ఎందుకు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఏపీ నుంచి 25 మంది ఎంపీలు కేంద్రానికి మద్దతు తెలుపుతుంటే ఏపీ ప్రజల ఇబ్బందులు ఎందుకు కనిపించడం లేదో తెలియజేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుంచి ఏపీ ఎంపీలు బీజేపీ పార్టీకి బానిసలుగా భుజాన ఎత్తుకుని తిరుగుతున్నారని, అందుకు బహుమానంగా మోదీ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తున్నారనిఆరోపించారు.ప్రతి అంశాల్లోనూ చిన్నచూపు చూస్తున్నారని, ఏపీ విపత్తున జాతీయ విపత్తుగా ప్రకటించాలని, వర్షంతో నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికీ రూ. లక్షా, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 5లక్షలు ఇవ్వాలని, పంట నష్టం కింద రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు మళ్లీ రాకుండా చంద్రబాబు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, వైఎస్ జగన్ బుడమేరును పట్టించుకోక పోవడం వల్లే విజయవాడ ముంపునకు గురయిందని ఆరోపించారు.

## ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పెన్షన్ నిలిపివేత..

### కొత్త బిల్లు ఆమోదించిన హిమాచల్ అసెంబ్లీ

ప్రజా గొంతుక డెస్క్



ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇకపై పెన్షన్ నిలిపివేయనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేరకు కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టింది.ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇకపై పెన్షన్ నిలిపివేయనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేరకు కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. ఫిరాయింపులను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టింది. హిమాచల్ ప్రదేశ్ శాసనసభ (సభ్యుల భత్యాలు, పెన్షన్) సవరణ బిల్లు 2024ను సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు మంగళవారం ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ఈ బిల్లులో ప్రస్తావించారు. 'రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ఏ సమయంలోనైనా అనర్హులుగా ఉన్నట్లయితే, చట్టం ప్రకారం ఒక వ్యక్తి పెన్షన్కు అర్హులు కాదు' అని ఆ బిల్లులో పేర్కొన్నారు.హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించిన కొత్త బిల్లు ప్రకారం ఇతర పార్టీలకు ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పెన్షన్ నిలిపివేస్తారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు ఇది వర్తిస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ రాష్ట్రంలోని ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో వారిపై అనర్హత వేటు పడింది.

# బీసీ జన కుల గణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికల జరపాలి

ప్రజా గొంతుక సెప్టెంబర్ నాలుగు డివిజన్ ప్రతినిధి సిరందాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



దేవరకొండ పట్టణంలోని డిండి హైవే రోడ్ లో తాటుకోల్ ఎక్స్ రోడ్ నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసినారు. రోడ్డు దిగ్వర్ణం చేశారు. రాకపోగల వాహనాలు ఇరువైపులా ఆగిపోయినాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... గతంలో అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ విషయంలో మభ్యపెట్టి మోసం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ 9 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కని సంజయ్ కుమార్ నేత, వరంగల్ జిల్లా గీసుకొండలో ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుండగా ప్రభుత్వము ప్రజల మనోభావాలు, ప్రాణాల కంటే అగ్రవర్ణ నాయకులు అధికారమే ధ్యాసగా చూస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం బీసీ జన కులగలను జరిపి తర్వాతే 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా ప్రభుత్వం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు కూరెళ్ళ కృష్ణ చారి,బీసీ మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, నల్గొండ జిల్లా బీఎస్పీ మహిళా అధ్యక్షురాలు కొండ లలిత,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీనివాసు, బిజెపి యువజన రాష్ట్ర నాయకులు పగిళ్ల సాగర్, గౌరోజు బ్రహ్మాచారి,వడ్డెర సంఘం డివిజన అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,మేదర సంఘం అధ్యక్షులు బొమ్మిడి వెంకటయ్య,ఓ బి సి మండల అధ్యక్షులు కడ్తాల బాలస్వామి, గొడుగు సతీష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, నాయి బ్రాహ్మ అధ్యక్షులు కానుగుల మోహన్ బాబు, లింగంపల్లి గోవిందు, లింగంపల్లి యాదయ్య, మీనాక్షి, ముత్తమ్మ, మహమ్మద్ ఫాతిమా, ఎరుకలి వెంకటమ్మ, వనం చంద్రకళ, ఉమా, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల అనుమతిని తప్పనిసరి.సిఐ రాజు వర్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను పోలీస్ శాఖ తరఫున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు సిఐ రాజు వర్మ ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని,ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో పోలీస్ శాఖ వారికి అందించాలని తెలిపారు.మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక/మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు పిట్టల చిన్న తిమ్మయ్యకు 30 వేల రూపాయలు, గ్యార యాదయ్యకు 30 వేల రూపాయలు మండల కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మాస నిలమ్మ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పొనుగుంటి శేఖర్, కోడల అల్వాల్ రెడ్డి, జానయ్య, గ్యార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి.ఏఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి వరదల కారణంగా ముంపునకు గురయ్యే కాలనీలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ తెలిపారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, ఆశోక్‌నగర్ కొత్తకాలనీలో ఆయన పర్యటించి, వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు సమచారం అందించాలని ఆయన అన్నారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు గాని లేదా 8712682106 నంబర్‌కు కాల్ చేయాలని కాలనీ వాసులకు ఏఎస్పీ అవగాహన కల్పించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్ తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి, గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి వేగంగా పెరుగుతుండడంతో ఎవరినీ గోదావరి నదిలో స్నానం చేసేందుకు అనుమతించవద్దని అధికారులకు తెలిపారు. అదే విధంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించవద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.

# మట్టి గణనాథులను పూజించాలి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 4 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులను ప్రతిష్ఠించి పూజించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపు నిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమీషనర్ భాస్కర్ రెడ్డి, డి.ఎస్.పి గిరిబాబు, ఆర్డిఓ శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, కౌన్సిలర్లు సైదులు,కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,సతీష్ రెడ్డి,ప్రదీప్,గాజుల మురళి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు మరియు బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేసిన పల్లా కిరణ్

–రెండవ రోజు ముమ్మరంగా పంపిణీ
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా





ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట జలగం నగర్, ధంసలాపురం, అగ్రహారం కాలనీ మరియు పద్మావతి నగర్, మోతి నగర్,బొక్కల గడ్డ వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు భారీ వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారిని చూసి చలించి పోయి తమ వంతు సహాయంగా ప్రముఖ సమాజ సేవకులు పల్లా కిరణ్ కుమార్ అధ్వర్యంలో రెండోవ రోజు ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

# బీజేపీ రాష్ట్ర నాయకులు బొలిగొర్ల శ్రీనివాస్ యాదవ్ ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే- నోముల భగత్ కుమార్
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజవర్గం తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామం.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బొలిగొర్ల శ్రీనివాస్ యాదవ్ యొక్క సోదరుడు బొలిగొర్ల శ్రీరాములు యాదవ్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జాటావత్ రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ జువాజి వెంకటేశ్వర్లు, మెండే సైదులు యాదవ్,మహిళా నాయకురాలు జంగాల లక్ష్మమ్మ, నాయకులు లింగాల వెూగలయ్య, బయ్య రవి,వెంకన్న, అనిల్, హరి కృష్ణ, బ్రహ్మం,తదితర నాయకులు పాల్గొన్నారు..

# ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 4



తెలంగాణ రాష్ట్ర ఐటి% డ% పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మంథని పట్టణ పరిధిలోని గంగాపూరి కి చెందిన మారగోని తిరుమల కు రూ.2,50,000 ఎల్ ఒ సి ఇప్పించారు. ఈ రోజు మంథని నియోజకవర్గం లోని మంథని పట్టణ పరిధిలోని గంగాపూరి కి చెందిన మారగోని తిరుమల కు కిడ్నీ సమస్యకి సంబంధించిన( 2,50,000 ఎల్ ఒ సి) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్ ఒ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ ఒ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కళ్లెం శ్రీధర్ రెడ్డి దశదినకర్మకు

హాజరైన ఉద్యమకారులు
వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి





తెలంగాణ ఉద్యమ సమయంలో వలిగొండ మండల జేఏసీ కన్వీనర్ గా పనిచేసిన కళ్లెం లక్ష్మారెడ్డి కుమారుడు. శ్రీధర్ రెడ్డి ఇటీవలన అకాల మరణం చెందడం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ శ్రీధర్ రెడ్డి దశదినకర్మకు. బుధవారం . వలిగొండ మండలం కు చెందిన ఉద్యమకారులు శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి.ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్.వలిగొండ మాజీ జెడ్పిటిసి ఉద్యమ నాయకులు. మొగుళ్ళ శ్రీనివాస్.మాజీ.వైస్ ఎంపీపీ వెంకట్ పాపిరెడ్డి.. సీనియర్ ఉద్యమకారులు బంధారపు లింగస్వామి దంతూరి సత్తయ్య. గంధ మల్ల. మల్లమ్మ.. సత్యనారాయణ రెడ్డి. పోలేపాక బిక్షపతి. . పబ్బు. నరసింహ. మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుడికి చేయూత



ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట //నర్మెట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భానోత్ రఘు ఇప్పలగడ్డ వారి కూతురు (హన్సిక) డాక్టర్ కోర్స్ చదువుతుండడంతో వారికి మానవ దృక్పథంతో రఘు స్నేహితుడు బత్తుల కరుణాకర్ సన్నాఫ్ సత్తయ్య ఆర్థిక సాయం చేశారు.

# మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని, మరియు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసిన

నూతన మున్సిపల్ కమిషనర్ ఎం యం రామదుర్గారెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్//





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ
మాజీ సి ఎల్ పి నేత నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డినీ మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూర్ జై వీర్ రెడ్డిని హాలియా మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వచ్చిన రామ దుర్గా రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవెల్లి నరేందర్ రెడ్డితో కలిసి హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి గురించి చర్చించారు.

# పెరుగుతున్నధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

**(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా**



గురుకుల పాఠశాల విద్యార్థుల సమయం పాలన మార్చాలిహలియా:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరు యాత్ర ఎస్ఎఫ్ఐ చండూరులో ప్రారంభమైహలియా పట్టణ కేంద్రముకు చేరుకోవడం జరిగింది. ఈ యాత్ర కు సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ యాత్ర ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఏడు గంటలకు పాఠశాల సమయం పెట్టడం వల్ల విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక వాష్రూమ్స్ ముందు బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఒక్కొక్క గురుకులాల్లో 600 మంది విద్యార్థులకు వుంటారు. అంత పొద్దుగాల వంట చేయడం కన్నా చాలా ఇబ్బందికరంగా మారుతున్నట్టు పరిస్థితి ఉన్నది.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ గురుకులాలలో పనిచేసే పార్ట్ ఉపాధ్యాయులను 6000 మందిని తొలగించడం చాలా బాధాకరమైన విషయం అన్నారు తక్షణమే వారిని వీధిలోకి తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్ట్ ఉద్యోగులతో కలిసి ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుంది. ఎస్సీ గురుకులాలలో ఉపాధ్యాయ లేక విద్యార్థులు చెట్ల కింద కూర్చొని ఆటలాడుకుంటున్నటువంటి పరిస్థితి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే ఆలోచించి పార్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని చెప్పేసి భారత విద్యార్థి ప్రదేశం ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తూ ఉంది. అదేవిధంగా గురుకులాల్లో పని చేస్తే టేక్ కేర్ వీలు హాస్టల్ వార్డులతో సమానంగా ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు ఎంతో సేవ చేస్తున్న వీరిని తొలగించడం చాలా బాధాకరమైన విషయం అన్నారు తక్షణమే కూడా వీధిలో తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర డిమాండ్ చేస్తుంది. కావున తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల సెక్రటరీలు తక్షణమే సమయపాళ్లపైన పునరాలోచించి మార్చాల్సిందిగా కోరుతున్నాం లేని పక్షంలో వేస్తే పేదలను ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 9 నెలలు గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం ఏ విధంగా అందుతుందో సమాధానం చెప్పాలని అన్నారు . అత్యాచారాలు మానభంగాలు దౌర్జన్యాలు దోపిడీలు చేసి జైల్లో ఉన్న ఖైదీకి 60 రూపాయలతో భోజనం పెడుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశానికి కాబోయే భావి భారత పౌరులు దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని ఉపన్యాసాలలో మాట్లాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నాయకులకు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల బాధలు ఏమాత్రం తెలియడం లేదన్నారు. హాస్టళ్లకు రావలసింది జిల్లా కలెక్టర్ కాదు స్థానిక ప్రజాప్రతినిధులు హాస్టల్లో కొచ్చి హాస్టల్లో విద్యార్థులతో పడుకొని విద్యార్థులు తినే భోజనం చేస్తే విద్యార్థుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. మార్పు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇవాళ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలలకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా విద్యార్థుల రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందని చెప్పేసి ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు జాతలు సైకిల్ యాత్రలు మోటార్ సైకిల్ యాత్రలు ప్రారంభించి విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసుకొని పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగి ఎందుకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో వేలాదిమంది విద్యార్థులతో ఈ ప్రభుత్వంతో చావోరేవో తెలుసుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఒక బలమైన విద్యార్థి ఉద్యమాన్ని సమరశీల పోరాటాలతో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కారం చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పోరాటానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు అద్దంలో అవస్థలు పడుతున్నారు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ముందుకు రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్ సిమెంట్ సుమారు 8250 కోట్ల రూపాయలు బకాయిల్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్లను విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పాలక ప్రభుత్వంలో ఒక సమగ్రమైన చర్చ జరిగేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉన్నాగాని విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు తక్షణమే తెలంగాణ విద్యాశాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలని చెప్పేసి ఈ యొక్క మోటార్ సైకిల్ యాత్ర డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రకు విద్యార్థులు మేధావులు తమవంతు సహాయం సహకారాలు అందించి యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఈ యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులో పాలక ప్రభుత్వాలపైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ కుర్ర సైదా, బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా వాసులు అప్రమత్తంగా ఉండాలి

-మానేరు డ్యామ్ గేట్లు ఎత్తడానికి సిద్ధమైన యంత్రాంగం
-మీడియా మిత్రులు కూడా సహకరించాలి
-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మానేరు ఎగువ పరివాహక ప్రాంతంతో పాటు ఉత్తర తెలంగాణలో అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కరీంనగర్ మానేరు డ్యాం గేట్లు ఏ క్షణమైనా ఎత్తడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, మానేరు డ్యాం దిగువ ఉన్న గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంకలోని ఆయన స్వగ్రామం నుంచి గత ఐదు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. డ్యాం దిగువ ఉన్న గ్రామాలలో సంబంధిత అధికారులు దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. నది పరివాహక ప్రాంతంలో పశువులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులు కూడా వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకుండా ఉంటే బాగుంటుందన్నారు. దిగువ ప్రాంతంలో ఉండే గ్రామాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అలాగే మీడియా మిత్రులు కూడా ప్రజలకు సమాచారం అన్ని విధాల సిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ పట్టణంలోని 17 వ వార్డ్ ,బుడగ జంగాల కాలనీ, జమ్మికుంటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, వీణవంకలోని కనపర్తి గ్రామం ప్రజలు వర్షాలతో చాలా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హుజరాబాద్, జమ్మికుంట మున్సిపల్ అధికారులు రెండు ప్రాంతాల్లో సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా జలాశయ దిగువ ఉన్న ప్రజలంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారులు వారికి సూచన చేస్తూ ఎలాంటి హాని జరగకుండా చూడాలని అని అన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కుల ద్వారా కుటుంబాలకు భరోసా

సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజురాబాద్ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరు ఆపదలో ఉన్న, ఎలాంటి కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదని, హుజురాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉందని, ఎవరు ఆధైర్యపడవల్సిన అవసరం లేదని బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యం చెందినవారికి వారి కుటుంబాలకుభరోసాగా సిఎం,ఆర్,ఎఫ్ చెక్కులు అందజేసిన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన నిరుపేదలందరికి సహాయం అందుతుందన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఇంక కొని సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని ప్రజలు గమనిస్తున్నారని వొడితల ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడిపల్లి చెరువు గండి పూడ్చాలని ఎమ్మార్వో కు వినతి...!

మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకమల్ల అశోక్
జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబుకు వినతి

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**





జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పెద్ద చెరువు మడిపల్లి -అంకుశపూర్ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న చెరువు దొరల హయాంలో అమాయక రైతులకు అమ్మి వాటిని పట్టా భూములుగా మార్చటం జరిగిందని. చెరువు ను కొన్నటువంటి అమాయక రైతులు మావి పట్టా భూములని మేము వ్యవసాయం చేసుకుంటామని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ చెరువు నిర్మాణం జరిగినప్పుడు ఉన్నటువంటి తూము ఉండగా గత ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రత్యేకంగా అంకుషాపూర్ రోడ్డున చెరువుకు పెద్ద గండి పెట్టి చెరువులో చుక్క నీరు కూడా ఉండకుండా చేస్తున్నటువంటి దుస్థితి మడిపల్లి చెరువుకు ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైనటువంటి వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు కుంటలు నిండి జలకలాడుతూ ఉంటే మడిపల్లి చెరువు మాత్రం విలవిల వాడిపోతున్నది. దీనంతటికీ కారణం ప్రత్యేకంగా చెరువుకు గండిపెట్టి పడ్డ నీరు పడ్డట్లే పోయేటట్లుగా అధికారులతో కుమ్మక్కై చేసినటువంటి పరిస్థితి. దీన్ని గ్రహించినటువంటి రైతుల సంక్షేమం కోసం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్ బుధవారం జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబుకి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా నూతనంగా చెరువుకు పెట్టినటువంటి గండిని పూడ్చాలని, అమాయక రైతుల నుండి కబ్జాకు గురి అయిన చెరువు భూమిని స్వాధీనం చేసుకోవాలని అవసరమైతే హైడ్రా చట్టాన్ని ఉపయోగించుకోవాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఒకవేళ తక్షణ చర్యలు తీసుకోనట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని కోరారు.

## పోషకాహారం తో సంపూర్ణ ఆరోగ్యం... ప్రమీల

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని అంగన్వాడి పాఠశాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతల ఆరోగ్య స్థితిగతులు చిన్నారుల పెరుగుదలపై పర్యవేక్షించి అనుబంధ ఆహారాలను తీసుకోవాలని అవగాహన కల్పించారు గర్భిణీలు బాలింతలు చిన్నారులు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ సిబ్బంది అంజలి రేవతి అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# సిపిఎస్ ను రద్దు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని నడి కూడ పాల్వాయి చేపూరు పాఠశాలలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా య( టి యస్ యుటిఎఫ్ ) సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కోశాధికారి నర్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న కరువుభాత్యాన్ని తక్షణం విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించాలని, గతంలో మాదిరి నెలవారి ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించాలని, తక్షణమే జిల్లా మండల విద్య అధికారులను నియమించి పరివేక్షణ పెంచి విద్యాభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, బి.పాండరయ్య, ఏ.యాదగిరి, వై. రమణ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యాసరాల సరుకులు అందజేత.

శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్.
శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 4:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన మోనగారి మల్లయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు మాజీ తాజా శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మల్లయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, పిల్లుట్ల మాజీ ప్రెసిడెంట్ బబ్బురి వెంకటేష్,వార్డు మెంబర్ బోను పుల్లయ్య, సంద్ర డాక్టర్ సుదర్శన్, దాసరి కర్రె సాయిలు, పిల్లుట్ల ఉప సర్పంచ్ దాసరి నర్సమ్మ,దుర్గయ్య,రెడ్డిపల్లి పోచం, బొడ్డు సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామములో వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మడిపల్లి గ్రామములో డాక్టర్ పి సంధ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 54 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. 5గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగినది. ముగ్గురికి మలేరియా కిట్స్ ద్వారా పరీక్షలు మరియు ఒకరికి డెంగీ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది , గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై మరియు వ్యక్తి గత పరిశుభ్రత పై, పరిసరాల పరిశు భ్రత పై అవగహన కల్పించనైనది. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ పి సంధ్య, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎం వనజ, సంధ్య మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా..ప్రయాణం ఎలా...



బస్సులు రావు పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లలేక..
రోడ్డు మరమ్మత్తులు చేపట్టి,బస్సులను యధావిధిగా నడిచేలా చూడాలి.ఏఐఎస్ఎఫ్.డివిజన్ సభ్యుల డిమాండ్.
ప్రజా గొంతుక :షాద్ నగర్ ప్రతినిధి

చిన్న వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయం అవుతుంది.ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం సాగించాలంటే ఆయా గ్రామాల ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వివరాల్లోకి వెళ్తే,,,షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం జాకారం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మాయంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.తద్వారా,బస్సులు రావడంలేదని విద్యార్థులు,గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు బాగాలేదు బస్సులు రావడం లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్. డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ తన బృందంతో కలిసి రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. “లి మీడియాతో మాట్లాడుతూ,,,షాద్ నగర్ నుండి పీర్జాపూర్ వరకు బస్సు వస్తుంది కానీ రోడ్డు బాగా లేనందువల్ల ఘణపురం,చింతకుంట తండా,ముష్టిపల్లి తండా,గుంజలపాడ్ మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సులు రావడంలేదని తద్వారా పాఠశాలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు,పట్టణానికి వివిధ పనుల మీద వెళ్లే ప్రజలకు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా చింతకుంటకు వెళ్లాలంటే విద్యార్థులు ప్రజలు భయపడుతున్నారని అన్నారు.రోడ్డంతా గుంతలు గుంతలుగా ఏర్పడి ఉండడంతో ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈ రోడ్డున మరమ్మత్తులు చేయాలని గతంలో చాలా సార్లు ఆయా గ్రామాలు ప్రజలు వేడుకున్న అధికారులు అవేవీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డును సందర్శించి,మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశించాలని గ్రామాల విద్యార్థులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్డును పరిశీలించిన వారిలో కుమార్,సంతోష్,శ్రీను,సునీల్, సంతోష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రహదారి నిర్మాణానికి కృషి చేస్తా.!



రైతులకు హామీ ఇచ్చిన వోడితెల ప్రణవ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

హుజురాబాద్ లోని బోర్నపల్లి చెరువు కట్టను, రహదారిని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బుధవారం పరిశీలించారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి నుండి ఇప్పల నర్సింగాపూర్ చెరువు కట్ట మీద నుండి రైతులు వ్యవసాయ పనులకు వెళ్ళుటకు చెరువు కట్ట మీద వాహనాలో వెళ్ళటానికి రహదారి లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రహదారి నిర్మిస్తే రెండు గ్రామాలకు వ్యవసాయ పనులకు, వర్తక, వాణిజ్య, వ్యాపారం కొరకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని స్థానిక రైతులు వోడితల ప్రణవ్ కు వివరించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రణవ్ మాట్లాడుతూ బోర్నపల్లి చెరువు కట్టపై రోడ్డు నిర్మాణానికి నిధులు తీసుకొచ్చి పనులు జరిపిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంట బోర్నపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# ఆసుపత్రిలో కుక్కల స్వైర విహారం

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం





ప్రభుత్వాస్పత్రిలో శునకాల జోరు భయాందోళనలో రోగులు.. సందర్శకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆస్పత్రి సిబ్బందికమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రి నిఘా' నిర్వీర్యంనల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది ఆసుపత్రి ఆవరణలో వీధికుక్కలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం నోరు మెదపలేదు. కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వీధి కుక్కలు తిరుగుతున్నాయి. ఓ పక్క సీజనల్ వ్యాధులతో జనాలు ఆస్పత్రుల్లో క్యూ కడుతుంటే..వీధి కుక్కలు దర్జగా తిరుగుతున్నాయి. ఉదయం, రాత్రి సమయాల్లో ఆసుపత్రి కారిడార్‌లో తిరుగుతుండటంతో పేషంట్లు, ఆందోళన చెందుతున్నారు. రోగులకు కుక్కల బెడద వెంటాడుతోంది. సాగర్ నియోజకవర్గంలో నలుమూలల నుంచి నిత్యం వందలాది మంది రోగులు, వారి సహాయకులు మెరుగైన వైద్యం కోసం కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రివస్తుంటారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల విభాగాలు కూడా కిటకిటలాడుతుంటాయి. నిత్యం సెక్యూరిటీ గార్డులు పర్యవేక్షిస్తూ ఉంటారు. అయినా సరే ఆస్పత్రి లోపలకి కుక్కలు ఎలా ప్రవేశిస్తున్నాయో ఎవరికీ తెలీదు. ఆస్పత్రి వార్డులు, వరండాలు, పరిసరాల్లో కుక్కలు తిరుగుతుండడంతో రోగులు భయాందోళన చెందుతున్నారు.ఆసుపత్రి అధికారులు పట్టించుకునే నాథుడేలేడు. ఆస్పత్రి అత్యవసర విభాగం వద్ద కూడా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజు 10 నుంచి 15 కుక్కలు ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ ఆసుపత్రికి వచ్చేవారిని చూసి మొరుగుతున్నాయి. దీంతో వారంతా భయభ్రాంతులకు గురవుతున్నాయి. ఆస్పత్రి ఆవరణలో పలుచోట్ల దారికి అడ్డుగా పడుకుని ఉంటున్నాయి. అవి ఎక్కడ మీదపడి కరుస్తాయోనని ద్విచక్ర వాహనదారులు సైతం భయపడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకుని కుక్కల సంచారం నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు.నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది లో ఏమాత్రం మార్పు లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి పరిస్థితులను చక్కదిద్దాలని కోరుతున్నారు.

# మహారాష్ట్రకు తరలిస్తున్న 45 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సిసిసి నస్పూర్



పోలీస్ స్టేషన్ బుధవారం ఉదయం టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది అనుమానాస్పదంగా వెళు తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేసి, అక్రమంగా మహారాష్ట్ర కి తరలిస్తున్న 45 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను టీఎస్ 02 యు డి 4192 నంబర్ గల బొలెరో ట్రాలీనీ స్వాధీన పరుచుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు అరెస్ట్ చేసిన నిందితుడి పేరు చింతల మోసెస్ మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ వాటి విలువ ఎనిమిది ఎనిమిది వేలు పట్టుబడిన వాహనాన్ని నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం నస్పూర్ పోలీస్ స్టేషన్ కి తరలించినారు.

# మద్యం సేవించి పాఠశాలకు రావడం సరికాదు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం




చర్ల మండల పరిధిలోని చింతగుప్ప గ్రామాన్ని సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ నాయకత్వం సందర్శించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం చింతగుప్ప గ్రామాన్ని సందర్శించిన క్రమంలో ఆ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.చింతగుప్ప గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయుడు మంగళవారం నాడు మద్యం సేవించి పాఠశాలకు వచ్చాడని పిల్లల తల్లిదండ్రులు అట్టి విషయాన్ని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.మరుసటిరోజు బుధవారం కూడా విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి యధావిధిగా పాఠశాలకు రావడం జరిగిందని పిల్లల తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురయ్యారన్నారు. విధేయత అనే ఆయుధంతో విశ్వాస నియతతో కూడిన విలువలతో వినయం అనే కిరీటాన్ని శిరస్సున ఉంచి విలువలు అనే సింహాసనం మీద విశ్వ విజేతగా నిన్ను కూర్చోబెట్టగలిగేది విద్య ఒకటేనని ఆయన తెలిపారు.అలాంటి విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులే మద్యం మత్తులో మునుగుతూ తప్పుడు దోవలో కొనసాగుతుంటే విద్యార్థుల భౌషత్ ను ఎవరూ తీర్చిదిదాలని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఇలాంటి బాధ్యతారాహిత్య ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు. సమర్థవంతులైన పూర్తి పట్ల బాధ్యత కలిగిన ఉపాధ్యాయులను ఈ పాఠశాలకు కేటాయించి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని ఆయన కోరారు ప్రధానంగా అధికారుల పర్యవేక్ష లోపమే ఇందుకు కారణమని అన్నారు తక్షణమే చర్ల మండలానికి రెగ్యులర్ ఎంఈఓ ని నియమించి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని కోరారు.

# .ఫోటో రైట్ అఫ్ :

గాలి వాన బీభత్సానికి నేలమట్టమైన మొక్కజొన్న
గంగారం సెప్టెంబర్ 4 ( ప్రజా గొంతుక న్యూస్ )



మహబూబాద్ జిల్లా గంగారం మండలంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా మొక్కజొన్న చేనులు మండల వ్యాప్తంగా బలమైన గాలులకు నేలకు 100 ల ఎకరాలు పడిపోయాయి పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన రాధారపు కొమురయ్య ఉన్నటువంటి 2 ఎకరాల మొక్కజొన్న చేను తాళ్ల పెల్లి సారంగపాణి 2 ఎకరాల మొక్కజొన్న చేను బోయిని ఐలయ్య 2 ఎకరాల మొక్కజొన్న పంట చైన్లు నేలమట్టం కావడంతో అదే కాకుండా మండల వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు భారీగా నేలమట్టం అయినాయని స్థానికంగా ఉన్న రైతులు తెలిపారు సుమారు ఒక్క ఎకరాకు 20వేల రూపాయలను నష్టం జరిగిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు తెలిపారు తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు పంట సర్వే నిర్వహించి ప్రభుత్వం వెంటనే ఎకరాకు 20000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని

# విద్యార్థుల తో స్వీయ బోధన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం నందు స్వీయ భోధన నిర్వహించబడినది. ఈ స్వీయ బోధనలో ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో వచ్చి విద్యార్థులకు పాఠాలను బోధించడం అందరిని అలరించింది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనది అటువంటి ఉపాధ్యాయ పాత్రను నేడు మేము నిర్వర్తించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఉపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వర్తించడం ఎంత బాధ్యతాయుతమైనదో మాకు తెలిసింది అని కొందరు విద్యార్థులు తమ భావాలను తెలియజేయడం చాలా సంతోషాన్ని కలిగించింది.ఈ చిన్నారులు అందరిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి ప్రసాద్ అకాడమీ కో ఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం మరియు జి. శ్రీనివాస్ అభినందించారు.

# ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో బుధవారం ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అమలు చేయడాన్ని స్వాగతిస్తూనే ఆ పథకంలో భాగమైన ప్రతి మహిళకు 2500 రూపాయల నగదును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదు. వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వేగవంతంగా విస్తరిస్తున్నాయని, ప్రభుత్వం తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి చికెన్ గునియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు అన్ని ప్రైవేటు దావకానాల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేటు దావకానాలు దోపిడీ విష జ్వరాల పేరుతో విపరీతంగా దోపిడీ పెరిగిపోయిందని, అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ దావకానాలో తీవ్రమైన బెడ్స్ కొరత ఉందని విష జ్వరాలపై రోజురోజుకు సమీక్ష సమావేశాలు నిర్వహించి నివారణకు కృషి చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ లో కనీసం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడంలేదని వారన్నారు. కనీస మౌలిక సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. హాస్టల్స్ లో రోజువారీగా వైద్యులు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట సరోజ జిల్లా ఉపాధ్యక్షురాలు జిల్లా సహాయ కార్యదర్శి దైద జానకమ్మ తుమ్మల పద్మ జిల్లా సహాయ కార్యదర్శి చానబోయిన నాగమణి జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన జిల్లా సహాయ కార్యదర్శి కారంపొడి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ సన్మాన సభను విజయవంతం చేయాలి

టిపిటి ఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె, నరసింహారావు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఈనెల ఆరో తారీఖున హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్స్, లెక్చర్లకు జరిగే గౌరవ సన్మాన సభకు అత్యధిక సంఖ్యలో ప్రైవేటు ఉపాధ్యాయులు హాజరై సన్మాన సభ విజయవంతం చేయాలని టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ జె, నరసింహా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి దిక్సూచిలా సమాజానికి పునాది రాయి లాగా కొవ్వొత్తిలా కరుగుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఆరోగ్యశ్రీ, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర వేతనాలతో దుర్భర జీవితాన్ని ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు గడుపుతున్నారని ప్రభుత్వాలు మారినా పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గత మూడేళ్లుగా ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్య కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్లు మంజూరు చేయకపోవడంతో వేతనాలు రాక కుటుంబాలు గడవక ప్రభుత్వ, ఉపాధ్యాయులతో సమానంగా వృత్తి బాధ్యతలు అంకితభావంతో నిర్వహిస్తూ అనారోగ్యాన్ని గురి అవుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సొంత జిల్లాకు పోస్టింగ్ విద్యుత్ ఉద్యోగి హర్షం..

కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విద్యుత్ యూనియన్ నాయకులు
సొంత జిల్లాకు తిరిగి పోస్టింగ్ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఎందుకంటే విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న యూనియన్ నాయకులను గత ప్రభుత్వం పనిష్మెంట్ కింద ఇతర జిల్లాలకు బదిలీ చేయడంతో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తిరిగి వారిని యథాస్థానాల్లో బదిలీ చేయడం పై తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ వికారాబాద్ జిల్లా డివిజన్ హెచ్ 82 యూనియన్ ప్రధాన కార్యదర్శి శివాని వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ధర్నా చేసిన విద్యుత్ ఉద్యోగులకు, యూనియన్ నాయకులను కేసిఆర్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి విధుల నుంచి తొలగించి 52 రోజుల తర్వాత పనిష్మెంట్ కింద తనతో పాటు 205 మంది యూనియన్ నాయకులను ఉన్నచోట నుంచి వేరే జిల్లాలకు బదిలీ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇన్నాళ్లు విద్యుత్ ఉద్యోగుల విషయంలో అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి సర్కారు వారికీ అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# ఫోటో రైట్ అఫ్:



భారీ వర్షానికి నేలమట్టమైన ఇల్లు
గంగారం సెప్టెంబర్ 4 ( ప్రజా గొంతుక న్యూస్ )

మహబూబాబాద్ : గంగారాం మండలం కోమాట్లగూడెం గ్రామంలో కాసుల సారయ్య ఇల్లు ఈరోజు ఉదయం భారీ వర్షానికి నెలమట్టం అయింది. ఆ సమయానికి ఇంట్లో ఎవరు లేక పోయేసరికి ఇలాంటి ప్రాణానష్టం జరగలేదు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కురుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రోజున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్ నంది నర్సింహ చారి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ సంగ లింగం కరుణాకర్ రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా సమీక్ష సమావేశానికి హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ.

మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 4:



మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అభివృద్ధి వర్షాలువరదలు తదితర కార్యక్రమాలపై జరిగిన అధికారిక సమీక్ష సమావేశానికి హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహని ఘనంగా సన్మానించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయుల గౌడ్ , మాజీ మ్మెల్యేమదన్ రెడ్డి, శివంపేట కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా, మెదక్ జిల్లా పరిధిలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో బీద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అభివృద్ధి చేపట్టవలసి సహాయక చర్యలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించిన ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వారాల గణేష్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్లూరు బ్రిడ్జి ని పరిశీలించిన జువ్వాడి నర్సింగ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్లూరు బ్రిడ్జిని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ బ్రిడ్జి కారణంగా పైడిమడుగు, మాదాపూర్ ,జోగన్ పల్లి ,సర్పరాజు పల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ సత్యనారాయణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ఎంబేరి నాగభూషణం నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ కరుణాకర్ రావు ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కల్లూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యునికి సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఎన్నికలు జరుగగా ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎక్కల్ దేవి రాంచంద్రంను వారి వంశీయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ కుల సంఘం ఎన్నికలలో నన్ను అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నా పద్మశాలి కుల బాంధవులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి పద్మశాలి సంఘం మరియు దేవాలయ కమిటీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల లో సి.ఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలో గల గడి ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఎస్ ఎం సి కమిటీ ఛైర్మెన్ పోతుగంటి మంగ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం నాయకులు పుప్పాల ప్రభాకర్ సంఘ లింగం మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పోషణ మాసంలో భాగంగా ఘనంగా గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 4 ::



మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివ్వంపేట అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో గ్రామీణ పోషణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం, ఆరోగ్యం పై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తుందని తెలిపారు. అనంతరం మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఏఎన్ఎం ఆశ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



ప్రజాగొంతుక :సెప్టెంబర్ 04: కోటపల్లి

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన ఘటన కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం. సిర్సా గ్రామానికి చెందిన రైతు, పెద్దింటి పున్నం చంద్ యొక్క ఎద్దు మంగళవారం రొయ్యలపల్లి రోడ్డు, పెద్దల్వ సమీపంలో గల పొలంలో మేత మేస్తుండంగా అక్కడ రైతులు ఏర్పాటు చేసుకున్న ట్రాన్సఫార్మర్ కు తగిలి కరెంటు షాక్ తో ఎద్దు మృతి చెందినట్లు రైతు తెలిపాడు. ఎద్దు విలువ రూ 60,000/- ఉంటుందని, ప్రభుత్వమే తనని ఆదుకోవాలని బాధితుడు కోరుకున్నాడు.

## జూనియర్ కళాశాలకు భూమి కేటాయించాలని ఐటి మంత్రి శ్రీదర్ బాబు కు విజ్ఞాపన పత్రం

ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 4




గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) మంథనికి స్వంత భవన నిర్మాణం కోసం భూమి కేటాయించాలని ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు కు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ తొడెంగా శ్రీలత అధ్యాపకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కళాశాల ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి కాగా అద్దే భవనంలోనే నడుస్తుందని, అద్దె భవనంలో గదులు సరి పోకపోవడంతో గత సంవత్సరం రెండు గ్రూపులు క్యాన్సిల్ అయినాయాని ప్రస్తుతానికి రెండు గ్రూపులతో కళాశాల నడుస్తుందని శ్రీలత పేర్కొన్నారు. విద్యార్థులకు ఆటస్థలం, భవనానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కొన్ని ఇబ్బందులకు గురవుతున్నామని మంత్రి కి వివరించారు. గెస్ట్ అధ్యాపకులకు పే స్కేల్ లేక టైం స్కేల్ ఇప్పించాలని కోరారు.అతిథి అధ్యాపకులు రెగ్యులర్ తో సమానంగా డ్యూటీ చేస్తున్నామని ఉద్యోగ భద్రత కల్పించాలని అప్పటివరకు 12 నెలల జీతం ఇప్పించాలని మంత్రి కి విన్నవించారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు ను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు భూషణవేణి శైలజ, అడేపు అరుణశ్రీ ఇస్లావత్ అనిత ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 16 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం అశోక్ కుమార్ తో పాటుగా మండలాధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఎస్పీ రోహిత్ రాజు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సెల్ఫీల కోసం వాగులు,వంకలు,నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు.వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి.వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది.కావున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలి.భద్రాచలం వద్ద గోదావరి నది పెరుగుతున్నది కావున పరిసర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి.జిల్లా అధికార యంత్రాంగం సూచించిన సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలి.ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలు వినియోగించుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## పవన్ కళ్యాణ్ దాతృత్వం.



వరద బాధితుల సహాయార్దం 6 కోట్ల రూపాయల భారీ విరాళం ప్రకటించిన జనసేనాని
ప్రజా గొంతుక డెస్క్

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయలుతెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయలు వర్షాల కారణంగా దెబ్బతిన్న 400 పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున 4 కోట్ల రూపాయలు విరాళం ప్రకటించిన జనసేనాని.

## నూతన సి సి రోడ్డు పనిని ప్రారంభించిన హాలియా మున్సిపల్ చైర్ పర్సన్

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్//హాలియా మున్సిపాలిటీ//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక 11వ వార్డు లో సిసి రోడ్డు పనిని ప్రారంభించిన హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి నరేందర్ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి సుమారు 6,00,000=00 ఆరు లక్షల పనిని అంగడి మెయిన్ బజార్ నిర్మల స్కూలు రోడ్డులో హాలియా పబ్లిక్ స్కూల్ నుండి గుర్రం నాగార్జున ఇంటి వరకు సిసి రోడ్డు పనిని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి ఆంజనేయులు, స్థానిక వార్డ్ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయిన బాధితులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన చౌటుప్పలలోని భూములు కోల్పోయిన త్రిబుల్ ఆర్ బాధితులు చౌటుప్పల పట్టణ కేంద్రంలోని త్రిబుల్ ఆర్ సర్వేలో భూములు కూలిపోతున్న రైతులు వారి ఆవేదనను ఎమ్మెల్యే తో మొరపెట్టుకున్నారు. చౌటుప్పల పట్టణంలో భూములు కోల్పోయిన రైతులందరూ మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసి మాకు న్యాయం చేయండి అని వేడుకున్నారు. త్రిబుల్ ఆర్ సర్వే పూర్తి అయితే ప్రభుత్వం పరంగా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చేస్తాం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు అదేవిధంగా ఎవరు ఎలాంటి దిగులు చెందకూడదు మీకు నేనున్నాను అని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్యాయం జరిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వం తరపున భూములు కోల్పోయిన వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

## కమలాపురం లో హెల్త్ క్యాంపు



మంగపేట //ప్రజా గొంతుక // సెప్టెంబర్ (04)బీ సీజనల్ వ్యాధుల వలన ప్రతి సంవత్సరం ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతుంటారు. ఈ సంవత్సరం ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట ఏజెన్సీ గ్రామాల ప్రజలు తీవ్ర జ్వరాల భారీన పడి చాలా ఇబ్బందికి గురవుతున్నారు. మలేరియా,డెంగ్యూ, వైరల్ ఫీవర్,టైఫాయిడ్ వంటి జ్వరాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.మండలం లోన్ని అన్ని గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది.బుధవారం రోజున ఉదయం కమలాపురం గ్రామం లోని ఎస్ సి (%వాజ%) కాలనిలో %మీా% వైశాలి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిరహించారు.గ్రామం లోని ప్రజలు జ్వరాలతో బాధపడుతున్న వారికి మెడిసిన్ ఇవ్వడం జరిగింది.ప్రజలు కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటి పరియవరణం శుభ్రంగా ఉంచుకోవాలి అని.తలనొప్పి కానీ జ్వరం కానీ వచ్చినా వెంటనే హాస్పిటల్ ని సంప్రదించాలి అని చెప్పడం జరిగింది.ఈ క్యాంపు లో %మీా% వైశాలి, %మీానూ% మౌనిక, %ూచీవీ%, ఆశ వర్కర్స్ టీం పాల్గొన్నారు

## హరీష్ రావు పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 4 :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్షం పై ఆరోపణలు దాడులు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. నర్సాపూర్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై దాడిని తీవ్రంగా ఖండించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పై చేసిన ఆరోపణలను జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దుంతి చంద్ర గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం సంఘం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన ఓరుగల్లుకు చెందిన మావోయిస్టు అగ్రనేతకు విప్లవ జోహార్లు..

ప్రజాగొంతుక. డెస్క్. సెప్టెంబర్ 04.




మావోయిస్టు పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ ఏ దాదా రణదేవ్ఏ దాదా....కేంద్ర కమిటీ సభ్యుడు,కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర చత్తీస్గడ్ బార్డర్ ఇంచార్జ్ మృతి చెందినట్టు దంతేవాడ పోలీసులు ధ్రువీకరించారు.కాగా మరణించిన అగ్రనేత దాదా స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందినట్లు దంతేవాడ ఎస్పి ప్రకటించారు పీడిత ప్రజల కోసం పుట్టిన ఊరును,కుటుంబసభ్యులను వదిలి నమ్మిన సిద్ధాంతం కోసం అడవి బాట పట్టి,నిర్బంధాన్ని సైతం లెక్క చేయకుండా కొన్ని దశాబ్దాలుగా ప్రజల కోసమే పోరాటం చేసి అడవి తల్లి వొడిలోనే ప్రాణాలు విడిచిన కామ్రేడ్ జగన్ కు జోహార్లు... లిలాల్ సలాం కామ్రేడ్ దాదా

## వలిగొండ ఎస్సైగా యుగంధర్. బాధ్యతలు.స్వీకరణ

వలిగొండ సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ నూతన ఎస్సైగా వి యుగంధర్ బుధవారం.బాధ్యతలు స్వీకరించారు యుగంధర్ గతంలో పోచారం ఐటీ కార్డార్.నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ డి మహేందర్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.కు. బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఎస్సై యుగంధర్ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు.

## హత్య కేసులో నిర్దోషులుగా తీర్పు వెలువడడంతో

న్యాయవాదికి సన్మానం



మెట్రో న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పదేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో సోమ గాని ఉదయ్, చెరుకు రణదీర్, కైసర్, సాజిద్,లపై అభియోగం మోపబడిన కేసులో ప్రముఖ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ కేసును వాదించడం తో సూర్యాపేట జిల్లా కోర్టు వద్ద నిర్దోషులు, వారి బంధువులు న్యాయ వాది పొదిల ప్రదీప్ కుమార్ ని బుధవారం ఘనంగా సన్మానించి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ప్రజలకు న్యాయం చేయడంలో ముందుంటారని, ఏ సమయంలోనైనా స్పందిస్తారని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. న్యాయవాది ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు కేసుల విషయానికి సంబంధించి సహాయం చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కంచర్ల సతీష్ కుమార్, మానస్ హనుమాన్ సింగ్, బి సుజాత, రాజు, కొంపెల్లి హరీష్, నిర్దోషుల మిత్రులు, కుటుంబ సభ్యులు, చిలుక మర్రి శ్రీనివాసచారి, ఇంద్రాల గురుస్వామి, గోపగాని వెంకన్న, బాసాని రామదాస్, పాలకూరి సైదులు, కుంభం నాగయ్య, సిరికొండ నాగయ్య, కంచర్ల రామారావు, దాసరి శ్రీనివాస్, వర్దెల్లి క్రాంతి, నజీర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఎకో ఫ్రెండ్లీ గణనాధులు తయారీ.

చిట్టి చేతులతో పెద్ద సందేశం.
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం




ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం పర్యావరణహితంగా గణనాథులను పాఠశాల చిన్నారులు తయారు చేశారు. ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని చాటి చెబుతూ పాఠశాల చిన్నారులు వివిధ ఆకృతులలో గణపయ్యలను తమ చిట్టి చేతులతో తయారు చేశారు. మట్టితో వివిధ ఆకృతులలో గణేష్ మహారాజును తయారు చేయడంతో పాటు ఆకులతో, కూరగాయలతో, పసుపు ముద్దలతో, పిండితో, రకరకాల కూరగాయలతో గణనాథులను తయారు చేశారు. చిట్టి చేతులతో పెద్ద సందేశాన్ని లోకానికి చాటి చెప్పడానికి పాఠశాల చిన్నారులు వివిధ రూపాలలో రూపొందించిన గణనాథుల ప్రతిమలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరుతూ తమ పాఠశాల చిన్నారులు పర్యావరణహిత గణనాథులకు రూపకల్పన చేశారని తెలిపారు. గణేష్ ఉత్సవాలలో,గణేష్ నిమజ్జన వేడుకలలో పర్యావరణహితంగా ప్రజలు పూజలు నిర్వహించాలని కోరారు. ప్రకృతికి కోపం వచ్చినప్పుడు ఎంతటి విధ్వంసమైనా కలుగుతుందని ప్రస్తుత సంఘటనలు రుజువు చేస్తున్నాయని అందుకే ప్రకృతిని కాపాడాలని, ప్రకృతిని రక్షిస్తేనే ప్రకృతి మనలను రక్షిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనుల అభివృద్ధికి 4 కోట్లు మంజూరు

మరో 47 కోట్లకు ప్రభుత్వానికి ప్రపోజల్స్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో 24 గంటలు భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి చేయాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధుల సమీకరణ కు సంబంధించి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . విద్యుత్తు పనుల అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని మరో 47 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించమని అన్నారు.

# న్యాయశాఖనుండివిద్యా శాఖకువెళ్లిన,ఉద్యోగుల నుఘనంగా,సన్మానించినఅలంపూర్,కోర్టుసిబ్బంది...

బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం సురేష్ కుమార్...
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్,గాపనిచేస్తున్న,అయిజపట్టణానికిచెందిన నరసింహ ను మెదక్,జిల్లాపఠాన్,చెర్వు లోని సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల నందు సివిక్స్ అధ్యాపకులుగాతెలంగాణప్రభుత్వంనియమించడం జరిగింది. గద్వాల పట్టణానికిచెందినమరొకఉద్యోగిఫిరోజ్,అలంపూర్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్,గాపనిచేస్తున్న అతనికి బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ నాంపల్లి హైదరాబాద్,లోనికళాశాలఅధ్యాపకుడిగా,నియామకంకావడంతోబుధవారం వారిద్దరికీ అలంపూర్ కోర్టులోబార్అసోసియేషన్అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు కోర్టు సిబ్బందివారినిశాలువా,పూలమాలతోఘనంగా సత్కరించి,వీడ్కోలుసమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా అలంపూర్, జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తికమలాపురం కవితహాజరయ్యారు. ఈ,సందర్భంగాన్యాయమూర్తికమలాపురంకవితమీడియాతోమాట్లాడుతూ, విద్యా శాఖలో పనిచేయడం అంటే ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మంచి అవకాశం మీకు లభించిందని, ఈ సువర్ణ అవకాశమును మీరు వినియోగించుకుని విద్యా శాఖలో అంకితం గా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని,ఈసందర్భంగా న్యాయమూర్తి కమలాపురం.కవిత బదిలీపైవెళ్తున్నఉద్యోగులను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్అధ్యక్షుడుసురేష్,కుమార్,మాట్లాడుతూ,న్యాయశాఖలో ఈ ఏడాదిజనవరిలో నియామకం కావడం జరిగిందనీ, గతంలో జరిగిన నియామకాలలో వీరికి విద్యా శాఖలో నియామకం రావడంతో న్యాయశాఖ ఉద్యోగానికి వదిలివిద్యాశాఖకువెళ్లడంతో వీరు ఏ శాఖలో పనిచేసినకూడా,ఆశాఖకుమంచిపేరుతెచ్చుకోవాలనిఆయనఆకాంక్షించారు. ఈ,కార్యక్రమంలోన్యాయమూర్తికమలాపురం కవిత,న్యాయవాదుల సంక్షేమసంఘంఅధ్యకులు మలిపెద్ది సురేష్ కుమార్,న్యాయవాదులు నాగరాజు,గవ్వలశ్రీనివాసులు, కోర్ట్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# దీనస్థితిలో నటుడు.. సాయం కోసం కన్నీటి ఎదురుచూపులు

(ప్రజా గొంతుక న్యూస్) ప్రతినిధి// నాగార్జున సాగర్ నియోజక వర్గం//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ సినిమాలో వినోదాన్ని పండించేనటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం దీనస్థితిలో ఉన్నారు.ఎన్నో సినిమాల్లోనటించినా వైద్యానికిడబ్బులులేకసాయం కోసంఆర్ద్రతతో ఎదురుచూస్తున్నారు.కిడ్నీలు పాడవడంతో గాంధీ ఆస్పత్రిలో డయాలసిస్‌చేయిస్తున్నట్లు ఆయన ఓ ఇంటర్వ్యూ లోచెప్పారు.బీపీ, షుగర్ వల్ల ఆయనకాలికి ఇన్ఫెక్షన్అయిందనితెలిపారు. తానుఎందరికో సాయంచేశానని,ఇప్పుడు ఖర్చులకు కూడా డబ్బులు లేవనిచెప్పారు నల్గొండ జిల్లా నిడమనూరులో తన మిత్రులు ఉన్నారని చెప్పారు

# నేత్రదానం యజ్ఞంలా సాగాలి...

శరీర, అవయవ దానాలపై
అపోహలు వద్దు
సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్
ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :




మరణానంతరం నేత్రాలు,అవయవాలు, శరీరం మట్టిలో వృధాగా కలసి పోనివ్వ కుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ కోరారు.39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ కిమ్స్ విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ అర్జున్ రావు అధ్యక్షతన సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ ,శరీర దానాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ,, నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు.నేత్రదానం అంటే మొత్తం కనుగుడ్డు తీయడం కాదని ,కన్ను పైన ఉన్న పల్చని "కార్నియా " అనే పొర మాత్రమేనని అన్నారు. మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్నియా మార్పిడి కోసం 15 లక్షలకు పైగా అంధులు వేచి తెలిపారు. అందులో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాల,బాలికలు ఉండడం అత్యంత విషాదకరమన్నారు. ఈ పరిస్థితుల్లో నేత్రదానం ఒక యజ్ఞంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరు పెద్ద మనస్సుతో ,మానవతా దృక్పథంతో ఆలోచించి మరణానంతరం నేత్రదానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు .అవయవ, శరీర దానాలపై అపోహలు తొలగించి, సమాజంలో వాటికున్న అవశ్యకత వివరించారు..ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ,, సదాశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ, శరీర దానాలపై విశేష కృషి చేస్తుండడంఅభినందనీయం అన్నారు.తమ సేవలతో ఎందరో అంధులకు వెలుగులు ప్రసాదించారని వారన్నారు.మార్కెట్టులో కోట్లు పోసినా లభించని శరీరభాగాలు,మరణాంతరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి మానవజన్మ సార్థకం చేసుకోవాలని కోరారు.సదాశయ ఫౌండేషన్ సలహాదారులు, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్ మాట్లాడుతూ,, సదాశయ ఫౌండేషన్ 2008 నుండి అవయవ, శరీర దానాలపై విశేష కృషి చేస్తున్నదని,వీరి కృషిని గుర్తించి ఈ మధ్యనే రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జాతీయ అవయవ, శరీరదాన సదస్సుకు ఆహ్వానించి సత్కరించారని,ఆ సదస్సు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి హాజరవడం ప్రశంసనీయమని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం, ఆర్థిక పరిపుష్టి కలిగిన సమాజం యువతి, యువకుల ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. అందువల్ల చదువులు, భవిష్యత్తు ఆశలే లక్ష్యం కాకుండా, అంధత్వ నివారణ ఉద్యమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ,,తమ ప్రయత్నాల మూలంగా ఓదెల లాంటి మారుమూల మండలంలో ప్రజలు చైతన్యం చెంది 180 మందికి పైగా నేత్ర,అవయవదానాలను చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఓదెల, అబ్బిడిపల్లి గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్ర దానం చేయాలని తీర్మానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ కళాశాలల వైస్ చైర్మన్, ప్రిన్సిపాల్ పక్షోత్సవాల కరపత్రం ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా ప్రతినిధులు యస్.రాజకనకయ్య, ఓదెల ప్రతినిధి క్యాతం మల్లేశం పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులచే శ్రవణ్ కుమార్ నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు.ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో.అనంతరం ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నేత్రదాన పక్షోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కళాశాల అధ్యాపక బృందంచే సదాశయా ఫౌండేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు.

# మేడారం లో సునామి సృష్టించిన సుడిగాలులు

మేడారం అడవుల్లో నెలకొరిగిన 50వేల చెట్లు
భయం గుప్పెట్లో మేడారం ప్రజలు



మంగపేట // ప్రజా గొంతుక // సెప్టెంబర్ (04) : ఓ వైపు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లాలో మాత్రం సుడిగాలులు సునామిగామారి బీభత్సం సృష్టించాయి. సుడిగాలి ధాటికి మేడారం-తాడ్వాయి రోడ్డు మార్గం అతలా కుతలం అయి అటవీ ప్రాంతంలో 50వేల చెట్లు నేలకొరిగినట్లు తెలుస్తోంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సుడిగాలి బీభత్సానికి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. గంటకు 90%ఖవీ% వేగంతో గాలులు వీచాయని పర్యావరణ వేత్తలు అంచనా వేస్తున్నారు. దీనికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లాలోని రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్, ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి, రేషన్ కార్డులేని వారి వివరాల సెకరణ పై సంబంధిత వ్యవసాయ, బ్యాంక్, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్‌రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రుణమాఫీ కానీ రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ లలో వ్యక్తి పేరు, చిరునామాల మార్పులపై వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి 2024-25 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులు రైతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రస్తుతం ఉన్న ఆయిల్ ఫామ్ పంటసాగు వద్ద రైతులతో సమీక్ష నిర్వహించి, వారికి ప్రత్యక్షంగా సాగు విత్తనాలు, పంటకాలం, సాగు విధానం వివరించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులతో అన్నారు.అనంతరం జిల్లాలోని మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించి, పూర్తి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఎల్.డి.ఎం వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించిన ఎంఎల్ఏ జారె



ప్రజాగంతుక సెప్టెంబర్ 4 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధికారులతో కలిసి సందర్శించి పూర్తి స్థాయిలో పరిశీలించారు.కనీస సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది ద్వారా పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి రాగా వెంటనే అధికారులను మౌలిక వసతుల కల్పనకు హాస్టల్ ఫర్నిచర్ కు అయ్యే ఖర్చును పూర్తి ఎస్టిమేషన్ వేసి తనకు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేపించి పూర్తి స్థాయి వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో
మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గణపాక సుధాకర్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 4 రాష్ట్రములో రానున్న రెండు, మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.కావున ప్రజలు వరద పరివాహక ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఇండ్లలోని వృద్ధులు, పిల్లలు, మహిళలు బయటకువెళ్లకుండ తాగుజగ్రత్తలు తీసుకోవాలిప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాల వద్ద ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ వారిని కోరారు.గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలసి వివిధ వార్డుల లో తిరుగుతూ, ప్రజల యొక్క యోగ క్షేమలు అడిగి తెలుసుకుంటూ భారీ వర్షాలకు కూలిన ఇండ్లు, అధిక వరదల వల్ల కుట్టుకుపోయిన పంటలకు ప్రభుత్వం అధికారులతో అంచనా వేసి, నష్టపరిహారం అందచేస్తమని అన్నారు.ఎవరు కూడా అధైర్యాపడ కుండ మీకు ప్రభుత్వం అండదండలు ఉంటాయని అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారై లు సీఎం సహాయ నిధికీ విరాళాలు అందించి అబధలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుకొండ ప్రకాష్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కాసార్ల రాంబాబు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దాపురం మొగిలి, మాజీ ఎంపీటీసీ బోనగాని సారయ్య గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కందాల వెంకన్న, సీనియర్ నాయకులు వచ్చావాయి సారయ్య గౌడ్, యూత్ సీనియర్ నాయకులు గుండె రమేష్, జక్కీ వికాస్ రాజ్, గింజపెల్లి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్స్ వాడ పట్టణం లో. పర్యటన చేసిన. జిల్లా కలెక్టర్. ఆశీష్



ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.4 సెప్టెంబర్ 2024.

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ పట్టణంలో పర్యటించి సబ్ కలెక్టర్ ఆఫీస్ లో బాన్సువాడ డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం మీరు శ్రద్ధగా చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించిందని 10 వ తరగతి ఫలితాల్లో 100% రిజల్ట్ తో 10/10 జిపి సాధించాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులు చదువుల చురుగ్గా ఉండేలా బోధన జరగాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, ఎల్లప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు, హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. పోటీ ప్రపంచంతో పోటీపడేలా క్రమశిక్షణతో చదవాలని విద్యార్థినిలకు సూచించారు. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. స్కానింగ్ రూమ్, ప్రసూతిగది ని పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై పై రోగులతో ఆరా తీశారు. అదిక వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి జ్వరంతో ఆస్పత్రి వచ్చే ప్రతి ఒక్కరికి రాపిడ్ ఫీవర్ టెస్ట్ నిర్వహించి అవసరమైతే ఎలీసా టెస్ట్ చేసి నిర్ధారణ అయితే వెంటనే డెంగీ ట్రీట్మెంట్ అందించాలని అన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్స్పైరీ అయిన మందులను ఎట్టిపరిస్థితుల్లో వాడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను సందర్శించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాక్ వివరాలు మాన్యువల్ గా మరియు ఆన్లైన్లో ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని ఇన్చార్జిని ఆదేశించారు. కల్కి చెరువును సందర్శించి చెరువు నిర్వహణ సక్రమంగా చేయాలని, వర్షాలతో కొంచెం చెడిపోయిన వాకింగ్ ట్రాక్ ను సరిచేయాలని, చెరువు కట్ట పైన సందర్శకులు సౌకర్యవంతంగా కూర్చొని చెరువు అందాలను వీక్షించేలా ఏర్పాటు చేయాలని, పార్కులో పిచ్చి మొక్కలం తొలగించి ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా సుందరంగా ఉంచాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాన్సువాడ డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి అధిక వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదలతో దెబ్బతిన్న వంతెనలు కాజ్ వేలు, లో లెవెల్ వతెనలు మరియు రహదారులను పరిశీలించి దెబ్బతిన్న వాటి మరమ్మత్తు కొరకు వెంటనే నివేదికలు పంపించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. వర్షాల వలన భూమి చిత్తడిగా మారి, నీరు నిలువ ఉండి దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను వ్యాపింపచేస్తాయి కాబట్టి గ్రామాలు మరియు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించి నీరు నిలువ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయాలని పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో వంగిన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, లూస్ అయిన విద్యుత్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారుల ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు పరిశీలించి అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని, పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని వదిలేటప్పుడు కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపల్ ఇంజనీర్ల మున్సిపాలిటీలో త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్, అండ్ పబ్లిక్ హెల్త్ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇండ్ల వివరాలను సేకరించి నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయడం అభినందనీయం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : తన పుట్టినరోజు సందర్భంగా రక్త దానం చేయడం అభినందనీయమని అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం ప్రభుత్వజనరల్ హాస్పిటల్ లోతన పుట్టినరోజును పురస్కరించుకొని చిరంజీవి యూత్ ఆధ్వర్యంలో చేసిన మెగా రక్త దాన శిభిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు.అన్ని దానాల్లో రక్త దానం మిన్న అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వీరు అందించిన రక్త%శీ% తో ప్రాణాలను కాపాడవచ్చున్నారు.రక్త దానం చేసిన వారిలో మహేష్, శరత్, సందీప్, రమేష్, శ్రీను, రవి పాటు 12 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ సుందర్ శారద, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉబ్బు బిక్షపతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా ఉబ్బు బిక్షపతి ని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియమించడం జరిగింది. బిక్షపతి మాట్లాడుతూ నన్ను నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డికి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి కి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ కు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవేందర్ కు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఎన్ మొగలన్నకు క్రాంతి కుమ్మరి శంకర్ కు రమేష్ కు కొండు పురుషోత్తం మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంకు చౌటుప్పల్ టౌన్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డికి సహకరించే నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు నేను పార్టీ కోరుకు సమయం ఇచ్చి పార్టీ ఎదుగుదలకు నా యొక్క శక్తి మేర ఎప్పుడు అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆయన అన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విష జ్వరాల మారిన పడిన వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్మగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వారం రోజుల నుండి ఎండాతిరపలేని భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలందరూ అప్రమంతంగా ఉండాలని ఆవులకు. మేకలకు చేపల వేటకు వెళ్లేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా సూచన చేశారు, అదేవిధంగా అనేకమంది వాగుల్లో చెరువులలో పడి మృతి చెందుతున్నటువంటి వారికి ప్రభుత్వం ఎక్సగ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, అంతేకాకుండా ప్రతి గ్రామాలలో రామ గ్రామాన మెడికల్ అధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎందుకంటే ఈ భారీ వర్షాల కారణంగా విష జ్వరాలు వలన అనేకమంది మంచాల బారిన పడినటువంటి పరిస్థితి కనిపిస్తుందని అన్నారు, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే బాధ్యత ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మరియు రైతు రుణమాఫీలు రాలేదని రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రేషన్ కార్డు లేదని మీకు రాదని ఇటువంటి మాటలు చెప్పి ఇంటికి పంపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం అవుతున్నారు అన్నారు, ఇటువంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలి, అదేవిధంగా కొత్త రుణాలు వీలైనంత త్వరగా ఇచ్చే విధంగా కృషి చేయాలని గుర్తు చేశారు, పోడు భూములకు ఇచ్చిన హక్కు పత్రాలు కూడా బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను ఆయన డిమాండ్ చేశారు, లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు, కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, సోడి రాంబాబు, మహమ్మద్ బేగ్, కొమరం చంటి, యానబోయిన వెంకట నరసయ్య, సోయం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిసియోథెరపిస్ట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు....

జిల్లా విద్యాశాఖాధికారి,డి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా లోని గల భవితా కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఫిసియోథెరపిస్ట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి డి మాధవి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఫిసియోథెరపి డిగ్రీ (బీపీటీ) / ఎం పీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులవుతారని తెలిపారు. క్యాంపు ఒక్కయింటికి రూ. వెయ్యి చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 5,6,7 తేదీలలో పూర్తి చేసిన దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల రూమ్ నెంబర్ 320 లోని జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సహిత సమన్వయకర్త ని 9246462324 నెంబర్ మీద సంప్రదించాలని కోరారు.

## సెప్టెంబర్ 4 నుండి 9 వరకు భారీవర్షాలు...

- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

వాతావరణ శాఖ సెప్టెంబర్ 4 నుండి 9 వరకు భారీవర్షాలు ఉంటాయని అంచనాలు ఇచ్చిన నేపథ్యంలో టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది.అధికారులు అప్రమత్తంగా ఉండాలి పెద్దపల్లి సర్కిల్ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసారు .హెడ్ క్వార్టర్ లోనే ఉంటూ ప్రతి గంటకొకసారి విద్యుత్ సరఫరా స్థితిని పరిశీలించాలన్నారు.24/7 పనిచేసేటట్లు అన్ని సర్కిల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనించాలి.విద్యుత్ అంతరాయాలు, విపత్కర పరిస్థితులు జరిగినవెంటనే పరిష్కరించాలన్నారు. తగిన సిబ్బంది, ఓ,ఎం సామాగ్రి, ముఖ్యంగా పోల్స్ మరియు సమర్థవంతమైన కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు .సిబ్బంది సెలవులు అన్ని రద్దు చేయబడ్డాయని, అత్యవసరంగా సెలవు కావాలంటే, సిఏ.హెచ్ ఆర్ డి, ట్రైనింగ్ కు సమాచారం ఇవ్వాలన్నారు .ప్రతికూల వాతావరణం, వరదలు, విద్యుత్ ప్రమాదాలు, , ఆస్తి నష్టం లాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన వెంటనే కార్పొరేట్ ఆఫీస్ కు తెలియపరచాలని కోరారు . సమస్త సిబ్బంది అప్రమత్తంగా ఉండి, వాతావరణ పరిస్థితులకు, విపత్కర పరిస్థితులకు తగిన విధంగా స్పందించాలని కోరారు .

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయలకు అవార్డులు

జిల్లా విద్యశాకధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో సెప్టెంబర్ 5 వ తేదీన నిర్వహించే వేడుకలలో 42 మంది ఉపాధ్యాయులను సన్మానిస్తునాట్టు డి.మాధవి జిల్లా విద్యశాకధికారి, పెద్దపల్లి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపద్యయులుగా ఎంపికైన ఉపద్యాయిని, ఉపాధ్యయులందరూ ఉదయం 11:00 గంటలకు ఇంటిగ్రాటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ కల్లెక్టర్ సమావేశ మందిరములో నిర్వహించే జిల్లా స్థాయి వేడుకలకు హాజరు కావాలని డి.మాధవి, జిల్లా విద్యశాకాధికారి, పెద్దపల్లి పేర్కొన్నారు.



| Sl. No. | Name of the Teacher | Designation | Working Place | Mandal |
|---|---|---|---|---|
| 1 | K.Saraswathi | GHM Gr-II | ZPHS (G) Julapally | Julapally |
| 2 | Y.Radha Swamy | GHM Gr-II | ZPHS RM kunta | Sulthanabad |
| 3 | T.Aruna | GHM Gr-II | ZPHS(G) Peddapalli | Peddapalli |
| 4 | D.Laxmi | GHM Gr-II | ZPHS Gunjapadugu | Manthani |
| 5 | Ch.Israel | GHM Gr-II | GHS Godavarikhani | Ramagundam |
| 6 | M.Deena | Principal | TSMS Dharmaram | Dharmaram |
| 7 | P.Manjula | SO | KGBV Ramagiri | Ramagiri |
| 8 | S.Anuradha | SA(Tel) | ZPHS Basanthnagar | Palakurthy |
| 9 | T.Sri Laxmi | SA(H) | GHS Manthani | Manthani |
| 10 | D.Sudharani | SA(Eng) | ZPHS Narayanpur | Sulthanabad |
| 11 | D.VeeraMallu | SA(Eng) | ZPHS (B) Julapally | Julapally |
| 12 | B.Pochaiah | SA(Eng) | ZPHS Potyala | Anthergaon |
| 13 | R.Narayana Rao | SA(M) | ZPHS Odedu | Mutharam |
| 14 | D.Venkateshwarlu | SA(M) | ZPHS Sulthanpur | Eligaid |
| 15 | B.JayaPrakash | SA(PS) | ZPHS Pegadapalli | Srirampur |
| 16 | P.Shankar | SA(PS) | ZPHS Narsimhapuram | Ramagundam |
| 17 | G.Mallesh | SA(BS) | UPS Nagaram | Kamanpur |
| 18 | G.Devender | SA(BS) | ZPHS Kalvacherla | Ramagiri |
| 19 | S.Prabhakar Rao | SA(BS) | GHS Peddapalli | Peddapalli |
| 20 | Vanaparthi Anjaiah | SA(SS) | ZPHS Dharmaram | Dharmaram |
| 21 | J.Sri Vishnu | SA(PD) | ZPHS Kanagarthy | Odela |
| 22 | N.Kanakaiah | LFL HM | MPPS Gurrampalli | Peddapalli |
| 23 | T.Aruna | LP H | MPUPS Ankampally | Srirampur |
| 24 | K.Vasantha | LP T | MPUPS Potharam | Manthani |
| 25 | S.Raghupathi Rao | SGT | MPUPS Brahmanapalli | Anthergaon |
| 26 | Thaslim Sulthana | SGT U/M | MPUPS Akbar Nagar | Anthergaon |
| 27 | G.Sreelatha | SGT | MPPS Pathipaka | Dharmaram |
| 28 | N. Siddiramulu | SGT | UPS Khilavanaparthi | Dharmaram |
| 29 | K.Venkateshwarlu | SGT | MPPS Ramulapally | Eligaid |
| 30 | V.Triveni | SGT | MPPS Peddapur | Julapally |
| 31 | S.Pushpalatha | SGT | PS Adarshanagar | Kamanpur |
| 32 | B.Rajitha | SGT | MPPS (G) Manthani | Manthani |
| 33 | D.Santhosh | SGT | MPPS Mutharam | Mutharam |
| 34 | M.Siddaiah | SGT | MPUPS Madaka | Odela |
| 35 | K.Prabhakar Reddy | SGT | MPPS G D Nagar | Palakurthy |
| 36 | Kasarla Srinivas | SGT | MPPS Bompelli | Peddapalli |
| 37 | Anil Prasad | SGT | MPPS Sriramnagar | Peddapalli |
| 38 | M.Rajeshwari | SGT | MPPS Begumpet | Ramagiri |
| 39 | K.Rajeshwari | SGT | MPUPS Vittalnagar | Ramagundam |
| 40 | K.Pallavi | SGT | MPPS Vennampalli | Srirampur |
| 41 | B.Ramesh | SGT | MPPS Ashok Nagar | Sulthanabad |
| 42 | V.Latha | CRT | KGBV Anthergaon | Anthergaon |

District Educational Officer (FAC) Peddapally

## భారీ వర్షానికి పూర్తిగా ఇల్లు కూలిపోయిన కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు 26 వార్డ్ లో కాలవకట్ట వెంబడి నివసిస్తున్న రాము ఇల్లు కూలి పోవడంతో కుటుంబానికి అండగా జనసేన పార్టీ తరఫున 10000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సైదులు యాదవ్, షేక్ హసన్ మియా మూలకలపల్లి మట్టయ్య, శివ యాదవ్ ,పోలజు మనోజు కుమార్,భరత్ లు తెలిపారు



## ప్రభుత్వ భూమిలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేయాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గ్రామస్తులతో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. లింగోజిగూడెం గ్రామంలో గత 20సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఒక ఎకరం భూమి కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. అట్టి భూమిలో 4కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన భూమిని ప్లాట్లుగా చేయాల, అర్హులైన నిరుపేదలను గుర్తించాలని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇలా పట్టాలి ఇవ్వాలని విన్నవించారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండమిది మల్లేష్, వార్డు అధ్యక్షుడు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు కల్లెం దయాకర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి బండమీది వెంకటేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహ్మా, మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ పర్నె ధర్మారెడ్డి, దేవాలయం కమిటీ అధ్యక్షుడు బండమీది ఎల్లయ్య, కొమ్ము లక్ష్మయ్య, జంపాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 4:జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిధిలా వస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న 3 రోజులు అతి భారీవర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని,అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులుప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగ పు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరిచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు.భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి.జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి.వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# ములుగు జిల్లాకు "ఎల్లో అలర్ట్" జారీ చేసిన వాతావరణ శాఖ

ములుగు డిఎస్పి నలువాల రవీందర్.
రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు సెప్టెంబర్ 4: గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ములుగు సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ తెలియజేశారు.

భారీ వర్షపాతం నమోదయ్య అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వా యర్లలో చేపల వేటకు వెళ్లకూడదని వాగులు దాటే ప్రయత్నం అసలు చేయ కూడదని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని, భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లకూడదని, తడిదనం వల్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని, శిధిలావస్థలో ఉన్న నివాసా లలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని డిఎస్పీ తెలియజేశారు.

# కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో రేషన్ కార్డు లేని రుణ మాఫీ రైతులు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం దేవలమ్మ నాగవరం రైతు వేదికలో కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే గురువారం అనగా 5.9.2024 టైం 10.00కి మండల వ్యవసాయ అధికారి గారి చే నిర్వహించబడును కావున రైతులు కుటుంబ సభ్యుల వివరాలు తెలిపి,కుటుంబ సభ్యుల తో ఫోటో దింప బడును.

# గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

పోలీసుల అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలి
గణేష్ మండపాల నిర్వాహకులతో టూటౌన్ సీఐ రమేష్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 4 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రానున్న గణేష్ నవరాత్రులను దృశ గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించడానికి కావాల్సిన అనుమతులు విధివిధానాలను టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ గణేష్ మండపాల నిర్వహకులు తో చర్చించి విధివిధానాలను తెలియజేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి అని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ పోర్టల్ వెబ్ సైట్

%ష్ట్రిజూం://జూశీశ్రీఱఎవజూశీతీఖశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీఙ.ఱఅ %ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని ,మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి అని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి అని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి అని, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి అని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి అని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి అని,మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు అని,గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి అని,గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి అని,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం అని, విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు అని, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ తో పాటు, టూ టౌన్ సిబ్బంది మరియు గణేష్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# సురేష్ కుమార్,ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యసంఘంనాయకులు..

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

అలంపూర్ జూనియర్ సివిల్,కోర్ట్,న్యాయవాదులసంఘం(బార్అసోసియేషన్) అధ్యక్షుడిగా ఎన్నికైన మలిపెద్దిసురేష్ కుమార్ ను అలంపూర్ వాసవి నిత్యాన్న సత్రం ఉపాధ్యక్షుడు,ఆర్యవైశ్య సంఘం నాయకులు కె సత్యనారాయణ, శాంతినగర్ కు చెందిన గోసంరక్షణసమితిఅధ్యక్షుడు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇట్కూరి శ్రీనివాసులు బుధవారం సాయంత్రం అలంపుర్ కోర్టులోనిన్యాయవాదుల కార్యాలయంలో అధ్యక్షుడు ఎం సురేష్ కుమార్ ను శాలువాతో ఘనంగాసన్మానించారు. ఈ,సందర్భంగాఇటుకూరిశ్రీనివాసులుమాట్లాడుతూ, సమాజ సేవకు సురేష్ కుమార్ తగిన వ్యక్తి అని భవిష్యత్తులో సురేష్ కుమార్ ఎన్నో ఉన్నతపదువులుఅధిరోహించాలనివారుఆకాంక్షించారు.



# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...

-రూ.1.73 కోట్లు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులు పంపిణీ.
శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైష్య భవన్ లో పెద్దపల్లి మండల మరియు పట్టణానికి చెందిన 173 మంది కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ లబ్ధిదారులకు 1,73,45,097- లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణ మరియు మండల కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభరాక్ లబ్దిదారులకు ? 1,73,45,097/- (ఒక కోటి డెబ్బై మూడు లక్షల నలభై ఐదు వేల తొంబై ఏడు రూపాయల) విలువగల చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈనెల 17న రెండో విడత ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుందని, గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. 17 న అర్హులైన ప్రతి ఒక్కరి నుండి అధికారులే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని, వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, పట్టణ కౌన్సిలర్లు, మండల మాజీ సర్పంచ్లు, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో శంషాబాద్ మున్సిపాలిటీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ ఆయిల్ కుమార్
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలోని 6వ వార్డు, పాత గొల్లపల్లి రోడ్డు నుండి కాజీ గల్లీ వరకు శంకర్ మట్ రోడ్ మీదుగా సుమారు 25 లక్షలతో ప్రధాన రోడు పనులు ప్రారంభం అయినది.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, సహకారంతో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు ఆయిల్ కుమార్. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మున్సిపాలిటీకి అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి జరుగుతుందని.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్ ఆయిల్ కుమార్. నాకు సౌకరిస్తున్న 6వ వార్డు ప్రజలు యువకులకు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజ గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిసాల్వపూర్ గ్రామ పంచాయతీ లో పనిచేసే సిబ్బంది అయిన దేవి శ్రీనివాస్ వాళ్ళ తల్లి దేవి యాదమ్మ ,అనారోగ్యంతో మరణించిన ఈవిషయం తెలుసుకొని బోయిని కొండ స్వామి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా డిసిసి అధ్యక్షుడు

## మృతుడి కుటుంబానికి అర్థిక సహాయం అందజేత



**ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం లోనీ,గంగాపురం గ్రామం లో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ ప్రధాన కార్యదర్శి బంధారం క్రాంతి సోదరుడు బంధారం భాస్కర్ అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంటనే విషయాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలియజేయగా వారు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు,తక్షణమే వారి కుటుంబానికి 10.000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖా అధ్యక్షులు నర్సింహులు , మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, జ్యోతి భాస్కర్ ,గంగం బుచ్చిరెడ్డి, ఎద్దు హరీష్ , సందెల రాములు, ఉమాకాంతం తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**




జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన 9 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా వారికి చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారికి సీఎంఆర్ఎఫ్ బిల్లు ఆర్థికంగా అండగా నిలుస్తుందని సిఎంఆర్ఎఫ్ ఇప్పించడం జరిగిందని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు సిద్ధారెడ్డి, నందనం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ హాజరై, ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ ,ఎస్సీ మోర్చా సురేష్, కేశయ కిసాన్ మోర్చా అధ్యక్షులు నిల కనకయ్య, మీనయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం కోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోచన్నపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూకంటి గణేష్, గద్ద రాజు ,జంధ్యాల సురేష్, రవీంద్ర చారి, కుక్కల కొండ వెంకటేష్, సాంబయ్య, రాజశేఖర్ రవి ,శ్రీకాంత్, శశికాంత్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, సతీష్ శ్రీధర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.